


పాపం అతనికేం తెసుసు! ఇన్ని కడుపులు కాలుస్తున్నారని — చాకీపోస్టులో చేరిన కొత్తరోజుల్లో ఎవరైనా ఏ కుంచెడో బియ్యం — ఏ మూటలోనో — కట్టుకుపోతే చూసిన్నా, 'పోనీలే' అని ఊరుకునేవాడు. ఓ పావలా డబ్బులిస్తే సంతోషించి, వాళ్ల కడుపుమంటకు జాలిపడి ఊరుకునేవాడు. జీతంతో జీవం గడవని రోజుల్లో ఈ నాల్గు డబ్బులూ అతనికి సాయపడేది కూడా.

'క్లిష్టత' 'పరిస్థితుల'కు విశేషణమైకూర్చుంది. ధాన్యం ఎక్కడికక్కడ నిలుపుచేసి, ఒక క్రమపద్ధతిలో సరఫరా చేయడానికి నిశ్చయింపబడింది. అయితే, ఇంత కాలంనుంచీ అధిక లాభాలు తీస్తూ, ఆ వ్యాపారంలో గుట్టుమట్టులు తెలుసున్న మిల్లు యజమానీ, పెట్టుబడిదారూ ఈ వ్యాపారం మరో చేతిలో పడనిస్తారా? పరిస్థితులనుబట్టి వీరిద్దరే ఈ హక్కును పొందగలిగారు.

ఆ లాభాలతోటే వుంటే పై యిద్దరూ ఇంత డబ్బు ఎలా గడించగల్గుతారు? అంచేత, సక్రమ వ్యాపారంలో వచ్చే బస్తాలతోపాటు — ఉత్పత్తిదారునికి ఏకొద్దో ఆశపెట్టి — మరికొంత సంపాదించగల్గేవారు. అధికారులకు తెలియకుండా మిగిలే లాభ సరుకుతో పాటు ఇదీ చీకట్లో బజారించేవారట! ఇందులో వుత్పత్తిదారుకు ముట్టేది ఏ ఒకటి రెండు రూపాయలో అంతే.

ఈ చీకటి బజారుకు సరుకు వెళ్ళడం, మామూలుగా-ఏమాత్రం వీలున్నా-దొంగ మార్కెట్టు బేరాలుచేసి, మరికొంత దొంగలాభాలతో దొంగ వ్యాపారంచేసే ప్రజాసేవకులు తెస్తున్న సరుకురావడం, ఈ సారి 'చాకీపోస్టు రామయ్య'కి రెండు పావలాలు, పైమునుబట్టి రూపాయలుకూడా వస్తున్నాయి. ఎంతైనా రామయ్య నెల సంపాదనా ఆఫీసరు ఒక్కచిటికతో సంపాదించినంత లేదు! మరి, ఆమాత్రం పెట్టుబడిలేకపోతే పై వ్యాపారమంతా ఎలా సాగుతుంది!

ఈపరిస్థితిని సరిదిద్దడానికీ, లాభాలు ఎక్కువ ప్రజలే పొందేలా చేయడానికీ, ఆహారాలు ప్రజలకు న్యాయయుతంగా అందజేయడానికీ, పై పద్ధతి మార్చి, ధాన్యసేకరణ సరఫరాలు మొదలైనవి మిల్లుయజమానీ, పెట్టుబడిదారు చేతినుంచి తప్పించబడింది. ఇప్పుడూ సంపాదించుకునే అధికారికి లంచం ఏదో విధంగా ముడుతూనే వుంటోదట! మన చాకీపోస్టు రామయ్యకి ఇప్పుడు దొంగ వ్యాపారం సాగించే వారిదగ్గరనుంచి ముట్టే ఫీజ్ ముడుతుంది.

తెనగపిండి తిన్న కుక్క ఇల్లాకల్తుంది! ఎలాగైనా, పూర్వపు మిల్లు యజమానీ, పెట్టుబడిదారూ, పంపిణీకి అడ్డునిలిచి, సర్వప్రయత్నాలు కలిపి, మళ్ళీ వ్యాపారం చేజిక్కించుకున్నారు! తాము లేకపోతే సేకరణా, పంపకం, సరిగా జరగవనేటంత

భయంకల్గించగలేవరకూ తంటాలు పడ్డారు. ఏ పద్ధతిలోనూ నిలకడలేక, ఇన్నిమార్పులు సంభవించడంతో ప్రజలను రేషనువిధానం సరిగా ఉపయోగపడలేకపోవడం ఆశ్చర్యపడ నవసరంలేదు. రేషనుషాపులో బియ్యం లేకపోవడంతో మలమలమాడే కడుపులు అశాంతిపాలుగాక ఏమవుతాయి? ఈ క్లిష్టతర పరిస్థితులమధ్య రకరకాల ప్రచారాలు-ధాన్యం ప్రభుత్వానికియ్యవద్దని ఉత్పత్తిదారునీ, (ఉన్న రేషనే బాగాలేకుండా సప్లయిచేయలేక పోతూంటే) రేషను హెచ్చించాలనీ, బాగాలేకుండా సప్లయి చేయాలనీ ప్రజలనూ కలచి ఊరుకున్నాయి. ఎక్కువ ఖరీదుకు కొనవద్దంటే కడుపుమండే మనిషి మానగల్గుతాడా? కడుపుకు కాని సంపాదన ఏంచేసుకుంటాడు? కొనే వాళ్ళున్నంతవరకు ఎక్కువ ఖరీదుకు అమ్మవద్దంటే అమ్మేవాడు మానగలడూ? మరి ఎక్కువ డబ్బులో కొనుక్కోడానికి ఎంత మందికి తాహతుంది? ఇన్ని కోట్ల ప్రాణాలు ఏంగాను!!

తలో రకంగా అనేస్తారు-ఫలితం?

బస్తాకి ఐదు పది సంపాదించే వుత్పత్తిదారుడు రెండు మూడు రూపాయల బోనసుకి ఆశపడతాడూ? ధాన్యసేకరణ సరిగా జరగడంలేదనీ, చేయమనీ, ప్రభుత్వం హెచ్చరిస్తూనేవుంది, నయానా భయానా ధనవ్యీకరణచేసే ఆఫీసరు, ధాన్య సేకరణ చేయడం—రెండు పనులూ—కష్టం గాదూ? పాపం, పెద్ద మొత్తాలుగా వున్న నిలువలు అలానే వున్నాయి—చీకటి అమ్మకాలకి. ఇక, ఆఫీసరు పనిచేసినట్టుండాలి గనుక, తినడానికి దాచుకున్న గింజలైనా తీసుకుపోతే ఎలాగ! మలమలమాడే మిగతా కడుపులతోపాటే వాళ్ళూను. రేషను యిచ్చినపుడే అందరికీన్నూ—సగం వడ్లు, సగం జెడ్లు! అదే వున్న రకం—ఏంచేస్తాం? మరి, వరి మొక్కలకి మా జిల్లాలలో జెడ్లు కాస్తాయా! ఆరోగ్యం—ప్రజలకి—ఎప్పుడో లేకుండాపోయింది. ఇప్పుడేం చేస్తాం?

రోజులు గడిచేకొలదీ పరిస్థితులు క్లిష్ట 'తరం' నుంచి 'తమం' చేరుకున్నాయి. 'రేషనుకొట్లో బియ్యం లేవు'!— 'ఈ బియ్యం తింటే కాళ్లు చేతులూ పడిపోతున్నాయి!' — "పోనీ, అన్నంకోసం ఏడ్చే చంటిపిల్లలకి పెట్టడానికైనా లేవు!" కడుపులోని ప్రేగులు తిరుగుబాటు! నీరస శరీరాలు ఎలా పని చేస్తాయి?!

ఈ ఆక్రందనాలూ, దీనాలాపాలూ "ఝుం ఝుమ్—" మనే (భీకర) లారీధ్వనిలో ఏం వినిపిస్తాయి! మానవ సౌఖ్యానికీ, సౌకర్యానికీ కృషి చేసిన శాస్త్రవేత్త, ఈ లారీ—ఇలా—ప్రజామారణకు సహాయపడడానికే వుపయోగపడడం చూస్తే ఎంత బాధపడేవాడో! యుద్ధంలో ప్రజామారణకు వుపయోగపడే మందుగుండ్లనీ మోసేవి. ఇప్పుడు ప్రజల కవసరమైన ఆహారాలే—వాళ్ళకు లేకుండా చేసి—ఎక్కడికో మోసుకు పోతున్నాయి. వేలకు వేలు బస్తాలు—మలమల మాడే కడుపులు వదలి—మోసుకపోయి, సామాన్యప్రజల సంపాదనను గుంజుకునే దొంగమార్కెట్టుదార్లకు లాభంచేకూరుస్తుంది.

ఇప్పుడు, పది ముప్పై ఉత్పత్తిదారుకి ఐదు, ఆఫీసరుకి ఐదు, దొంగ సాహుకారికి అయిదు, చాకీ పోస్టు రామయ్యాతోసహా మిగత చిల్లరంతా......

ఇంతకీ రామయ్యాకు ముట్టేది ఏరెండో మూడో అందుకే పోనిస్తున్నాడు! తన రెండు రూపాయలకు ఇంత ప్రజ మలమల మాడుతారని అతనికేం తెలుసు? ఆనీచపు రెండురూపాయలకు ఇన్నిజీవాలు బలి చేస్తున్నానని పాపం-అతనికేం తెలుసు!

---

బ్రిటన్‌లో 42,50,000 టెలిఫోనులకు వార్త అసౌకర్యం కలిగించే 6,000 ఎక్ఛేంజీలున్నాయి.

• • •

అయిదు కుందేళ్లు ఒక గొర్రె తినేపాటి పచ్చిక తింటాయి.

• • •

సోడా 18వ శతాబ్దపు వైజ్ఞానికుడు జోసెఫ్ ప్రీస్ట్లీ కనిపెట్టాడు.